హజ్ యాత్రికులకు సిఎం జగన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ హజ్ యాత్రికులకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక సాయం చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్‌యాత్ర చేసే ఒక్కో యాత్రికునిపై రూ.80 వేల అదనపు భారం పడుతుందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ యాత్రికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం జిఒ నంబర్ 114ను విడుదల చేస్తూ రూ.14.51 కోట్ల ఆర్థిక సాయం విడుదల చేసిందని తెలిపారు. ఈ మొత్తాన్ని, సెంట్రల్ హజ్ కమిటీకి చెల్లిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు నిర్ణయించిన ధరల మేరకు, యత్రికులపై పడిన అదనపు ఆర్థిక భారాన్ని దేశంలో మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే భరిస్తుందనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

శాశ్వత ప్రాతిపదికన

నియామకాలు చేపట్టాలి : యుటిఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీరాజా

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిన ప్లస్ టు పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యో గోన్నతలు చేపట్టి జెఎల్, పిజిటిగా నియమించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం యుటిఎఫ్ భవన్‌లో ప్రాంతీయ మండలాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ప్లస్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సహాయకులకు ఉద్యోగోన్నతలు నిర్వహించి జూనియర్ లెక్చంర్స్‌గా, పిజిటిలుగా నియామకాలు చేపట్టాల్సి ఉండగా, అందుకు భిన్నంగా ఒక ఇంక్రిమెంటు మంజూరు చేస్తూ పాఠశాల సహాయకుల హోదాలు ప్లస్ టు బోధించాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానాల పేర్లు చెప్పి ఉపా ధ్యాయులకు ఉద్యోగోన్నతలు చేపట్ట కుండా ఒక ఇంక్రిమెంటును ఆశగా చూపడం తగదన్నారు. వ్యవస్థలో మార్పులు చేసేటప్పుడు ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు, విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తూ విద్యా వ్యవస్థలో వినూత్న ప్రయోగాలు చేయడం వల్ల విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని చెప్పారు. గత ఏడాది ప్లస్ టు ఏర్పాటు చేసిన ప్పటికీ జెఎల్, పిజిటిలను నియమించకపోవడం వల్ల పాఠశాలల్లో విద్యార్థులకు బోధన అందక తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పుడు ఇంక్రి మెంట్ పేరుతో ప్లస్ టు బోధించాలనడం ఉపా ధ్యాయులను మభ్య పెట్టడమేనని ఆరోపించారు. ఉద్యోగోన్నతలు ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం నిర్వహించాలే తప్ప ఒక ఇంక్రిమెంట్ తో పాఠశాల సహాయకుల హోదాలో బోధించాలనడం ఉద్యో గోన్నతులకు కొత్త భాష్యం చెప్పడమేనని తెలిపారు. ప్రభుత్వ వైఖరి చూస్తుంటే ఇలా ఇంక్రిమెంట్‌ల ద్వారా పనిచేయించుకోవాలనే కుట్రకు తెరలేపుతుందా అనే సందేహం కల్గుతుందని వాపోయారు. ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలు విడనాడి రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గౌరవ వేతనాలు, ఒక ఇంక్రిమెంట్ల పేరుతో చేపట్టే విధానాన్ని ప్రతిఘటిస్తామన్నారు.

బిజెపి ఎంపీని అరెస్టు చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

రేజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజు భూషణ్‌ను అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు, ఉపాధ్యక్షులు విజయ్ డిమాండ్ చేశారు. సోమవారం గురుకుల ఐటిఐ కళాశాల వద్ద విద్యార్థులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా మహిళా రెజ్లర్లు బంగారు, కాంశ్య పతకాలు సాధించారని తెలిపారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, ఎంపీ అయిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కంచె చేను మేసినట్లు కాపాడాల్సిన అధ్యక్షుడే లైంగిక వేధింపులకు పాల్పడడం దుర్మార్గమని విమర్శించారు. ఎంపీపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర నాయకులు జగదీష్, పవన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర స్థాయి డివైఎఫ్ఐ రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2,3,4న విశాఖ పట్నంలో శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యలపై నిరంతర పోరాటాలు సాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులు భర్తీ చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ లేదన్నారు. గ్రూప్స్, డిఎస్‌సి కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు హామీని బిజెపి ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. వీటి అమలు కోసం భవిష్యత్తులో పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, ఓబులేసు, ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి : జెసి

కడప : జిల్లాలో గృహ నిర్మాణ పథకం కింద చేపడుతున్న జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని జెసి జి.గణేష్ కుమార్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, హౌసింగ్‌పీడీ . కృష్ణయ్యతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఆర్‌డిఒలు, నియోజకవర్గ, మండల స్థాయి, హౌసింగ్ అధికారులు, ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలకు ఇళ్లు పథకంలో భాగంగా చేపడుతున్న గృహ నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతివారమూ ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ మొదలు కానివీ, మెటీరియల్, రుణ సహకారం మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి గృహనిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో రోజూ సమీక్ష చేయాలన్నారు. కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఒలు ధర్మ చంద్రారెడ్డి, వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, వివిధ శాఖలకు చెందిన నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

చెస్ టోర్నమెంట్ విజేత భగతీశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

భగతీశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్న అతిథులు

ఫీడె ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ విజేతగా జిల్లాకు చెందిన భగతీశ్వర్ రెడ్డి నిలిచాడు. అనంతపురం నగరంలోని రెయిన్‌బో మోంటెస్సోరి ప్రీస్కూల్ లో ఈనెల 11 నుంచి 15 వరకు నిర్వహించిన ఫీడే ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో కడప జిల్లా కమలాపురానికి చెందిన భగతీశ్వర్ రెడ్డి విజేతగా నిలిచాడు. ఈ టోర్నమెంట్లో 182 చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. 9 రౌండ్లకు 8.5 పాయింట్లు సాధించి విజేతగా నిలవడం విశేషం. రూ. 7 వేల నగదు బహుమతితోపాటు 68 రేటింగ్ పాయింట్స్‌ను భగతీశ్వర్ రెడ్డి సాధించాడు. అతన్ని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారి అభినందించారు.

కడప నుంచి గోవాకు ఇంద్ర ఏసీ బస్సు

కడప అర్బన్ : కడప నుంచి గోవాకు ప్రత్యేక ఇంద్ర ఏసీ బస్సును ఏర్పాటు చేసినట్లు కడపు డిపో మేనేజర్ ఢిల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 19న సాయంత్రం 6 గంటలకు కడపలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు గోవాకు చేరుకుంటుందని పేర్కొన్నారు. రానూ పోనూ పెద్దలకు రూ.3000, పిల్లలకు రూ.2250 ఛార్జీగా నిర్ణయించామన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి

కడప అర్బన్ : ఆధునిక సాంకేత పరిజ్ఞానంతో, సాటిలైట్ సహాయంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సిఐటి సిసిసిఐఆర్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ అన్నారు. సోమవారం కెఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సుస్థిర పంట ఉత్పత్తి లాభసాటి వ్యవసాయం అనే అంశంపై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సుస్థిర పంట ఉత్పత్తి కోసం కచ్చితమైన లాభసాటి వ్యవసాయం రిమోట్ సెన్సింగ్, డ్రోన్ టెక్నాలజీ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో రైతులు వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎలా అధిగమించాలన్నారు. కచ్చితమైన లాభసాటి వ్యవసాయం, పంట నాణ్యత మెరుగుపరచడానికి, ఉపగ్రహ చిత్రాలు, ఫీల్డ్ మ్యాపింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వల్ల ప్రయోజనాలు చేకూరుతుందని చెప్పారు. సదస్సుకు ప్రముఖ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ న్యూఢిల్లీ వారు స్పాన్సర్ చేయగా, స్పాన్సర్ సంస్థ వారిని, కళాశాల ప్రోగ్రాం కార్యనిర్వాహకుల సిబ్బందిని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ వి. ప్రేమ్ కుమార్, ఇసిఇ విభాగాధిపతులు డాక్టర్ జి. హేమలత, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎం.వెంకట నారాయణ, సమన్వయకర్త డాక్టర్ అరుణ్ కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ..

మృత్యు ఒడిలోకి

ప్రమాదంలో ఛిద్రమైన బాలుడి తల

వాహనంలో చిక్కుకుపోయిన నలుగురి మృతదేహాలు

చెల్లాచెదురుగా పడిన మృతదేహాలు

- తుఫాన్ వాహనాన్ని ఢీకొన్న లారీ
- ఏడుగురు దుర్మరణం
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం
- మృతులంతా సమీప బంధువులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి, ఆర్‌డిఒ, డిఎస్‌పి

కారుల్లో ఇరుక్కున్న మృతదేహాలు

రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

రోడ్డు ప్రమాద మృతులు

1. కాటసాని సుభద్ర (38) (కంప్లీకొట్టాలు, బళ్లారి),
2. కాటసాని లిఖిత్ కుమార్‌రెడ్డి(11) (కంప్లీకొట్టాలు, బళ్లారి),
3. కంచెరెడ్డి సునీల్ కుమార్‌రెడ్డి (27) (నేదరపేట, కొండాపురం),
4. ఎస్.లక్ష్మీదేవి(38) (కంప్లీకొట్టాలు, బళ్లారి),
5. ఎం.సుమలత (38) (మైలవరం)
6. కొంచెంరెడ్డి వెంకటలక్ష్మి(55) (కృష్ణాపురం, తాడిపత్రి)
7. భూమిరెడ్డి సుధాకర్‌రెడ్డి (38) (డ్రైవర్, అబకంపల్లె, లింగాల)

ప్రజాశక్తి-కొండాపురం

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ మృత్యు ఒడికి చేరుకున్నారు. తిరుమలకు వెళ్లి ఏడు కొండల స్వామిని దర్శించుకొని వస్తుండగా, జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సోమవారం ఉదయం 5.15 గంటలకు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... అనంతపురం జిల్లా తాడిపత్రి, కర్నాటకలోని బళ్లారి జిల్లా కంప్లీకొట్టాలకు చెందిన 14 మంది బంధువులు తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శనానికి తుఫాన్ వాహనంలో వెళ్లారు. దర్శనం అనంతరం అదే వాహనంలో స్వగ్రామాలకు బయలుదేరారు. మరో 20 నిమిషాలలో ఇంటికి చేరుతామనుకున్న సమయంలో కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలో వైఎస్ఆర్ జిల్లా కొండాపురం మండలం ఏటూరు గ్రామ సమీపంలో వీరందరూ ప్రయాణిస్తున్న తుఫాన్ వాహనాన్ని తాడిపత్రి వైపు నుంచి కడప వైపుకు వెళుతున్న పది టైర్ల లారీ అదుపుతప్ప ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కకడే మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్మరణం పాలైన వారిలో నలుగురు మహిళలు ఒక బాలుడు, ఓ అవివాహితుడు, డ్రైవరు ఉన్నారు. గాయపడిన ఏడుగురిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని పోలీసులు సహాయంతో అంబులెన్స్ వాహనాన్ని పిలిపించి తాడిపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం జిల్లా ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం చేటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే లారీని అక్కడే ఉంచి డ్రైవర్ పరారయ్యాడు. లారీ క్లీనర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు.

భారీగా తరలివచ్చిన స్థానిక ప్రజలు

సోమవారం ఉదయం జాతీయ రహదారిపై జరిగిన దుర్ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా చేరుకొని ఆవేదనకు లోనయ్యారు. ఒకే కుటుంబానికి చెందిన వారంతా మృతి చెందడంతో వారి బంధుల ఆర్థనాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.

ప్రమాదానికి గుంతలే కారణం

ఈ ప్రమాదానికి ప్రధాన కారణం జాతీయ రహదారిపై అధికంగా గుంతలు ఏర్పడడమే. ప్రమాదం జరిగిన ప్రాంతంలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్డు మట్టి మీద వేయడంతో లారీ డ్రైవర్ తన వాహనాన్ని గుంతలలో పడకుండా తప్పించబోయి ఎదురుగా వస్తున్న తుఫాన్ వాహనాన్ని ఢీకొట్టాడు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి, ఆర్‌డిఒ

సంఘటన జరిగిన ప్రాంతం హైవే కావడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా కొండాపురం సిఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్ఐ సత్యనారాయణలు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి ఎస్‌పి అన్బురాజన్, జమ్మల మడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు, డిఎస్‌పి నాగరాజు, కొండాపురం తహశీల్దార్ శోభన్‌బాబు తమ సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీ క్షించారు. సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బంధువుల నుంచి మృతుల వివరాలను సేకరించి అనంతరం పోలీసులు అంబులెన్స్ వాహనాల్లో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రికి తరలించారు.

ప్రమాదానికి కారణమైన లారీ

గాయపడినవారు

1.బోడేల నారాయణరెడ్డి,
2.బోడెల జయలక్ష్మి,
3.జి.ఆదిలక్ష్మి,
4.జి మోక్షితరెడ్డి
5.జి.యువన్‌రెడ్డి
6.చీరయ్యగారి మేఘనారెడ్డి
7.సీరయ్యగారి శిల్పారెడ్డి

పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దుర్గాప్రసాద్

రిమ్స్‌లో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు, శ్రీ విజదుర్గాదేవి ఆలయ కార్యనిర్వాహకులు దుర్గాప్రసాద్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టైలర్ ఈశ్వర్ ఆధ్వర్యంలో రిమ్స్‌లోని బాలింతల వార్డులో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అభిమానులు, శ్రేభిలాషులు, కులబాంధవులు, యువత చూపిస్తున్న, ప్రేమ, అనురాగం, ఆప్యాయత ఎన్నటికీ మరువలేనని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సి.కె.దిన్నె మూలవంక వద్ద ఉన్న ఏఎల్ కాలనీలో మొక్కలు నాటారు. ప్రకాష్ నగర్‌లోని జెఎస్‌ఒఎస్ఆర్ ఆర్గనైజేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం చేశారు. పాత రిమ్స్‌లోని ఆదరణ నిరాశ్రయుల కేంద్రంలో అన్నదానం చేశారు. దేవునికడపలో కేక్ కటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డెయ్య యాదవ్, బాబు, రంజిత్, తోట సుమన్, మేస్త్రి వెంకటయ్య పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన విసి

కడప అర్బన్ : వైవీయూ విసిగా బాధ్యతలు స్వీకరించిన చింతా సుధాకర్ సోమవారం మేయర్ ఛాంబర్‌లో మేయర్ సురేష్‌బాబను మర్యాద పూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయుల శిక్షణ వాయిదా

కడప అర్బన్ : డిఎస్‌సి-2018 ఉర్దూ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు వాయిదా వేసినట్లు రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమామ్‌బాష, ఇక్బాల్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ఉపాధ్యాయల శిక్షణ కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయులు హాజరు కావద్దని తెలిపారు. ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లామని పేర్కొన్నారు.

నిరసన చేపడుతున్న రిమ్స్ కళాశాల సిబ్బంది

ఉద్యోగులపై దాడి అమానుషం

ప్రజాశక్తి-కడప సిటీ

రిమ్స్ మెడికల్ కళాశాల ఆఫీసు సూపరింటెండెంట్ శ్రీనివాసులుపై దాడి చేయడం అమానుషమని ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు. దాడిని నిరసిస్తూ సోమ వారం రిమ్స్ కళాశాల ప్రాంగణంలో సిబ్బందితో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఖాజాబీ నియామకంపై నిబంధనలకు విరుద్ధంగా చేపట్టాలని ఒత్తిడి తీసుకొచ్చి దుర్భాషలాడుతూ సూపరింటెండెంట్‌పై దాడికి దిగడం దారుణమని వాపోయారు. రిమ్స్‌లో పనిచేసే ఉద్యోగులకు, సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యాల యాల్లో సిసి కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి. గోపికృష్ణకు వినతి పత్రం అందజేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులు జయలక్ష్మి, వెంగళరావు, నగర అధ్యక్షులు కె. చిన్నయ్య, నగర కార్యదర్శి సైలేశ్వర్‌రెడ్డి, కోశాధికారి నాగార్జున, ప్రభుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రీసోర్స్ పర్సన్ల పాత్ర కీలకం


శిక్షణలో రీసోర్స్ పర్సన్లు

కడప : డ్వాక్రా మహిళలు సంఘం ద్వారా ఆర్థిక పురోగతి సాధించేందుకు రిసోర్స్ పర్సన్ల పాత్ర చాలా కీలకమైందని జిల్లా రిసోర్స్ పర్సన్ జి. చంద్రశేఖర్ రావు అన్నారు. సోమ వారం కడప నగరంలోని ఎస్‌ఎల్ఎఫ్ టిఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్లకు మెప్మా కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై శిక్షణా తరగతులు రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర్ రావు నిర్వహించారు. ఈనెల 15 నుంచి 31 వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు.

అర్జీలను వేగంగా పరిష్కరించాలి : కలెక్టర్

కడప : ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన 'స్పందన' కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు జెసి జి.గణేష్ కుమార్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, డ్వామ, డిఆర్‌డిఎ పీడీలు యదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నరసింహులు, అనుడ సెక్రటరీ శ్రీలక్ష్మి హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. కార్యక్ర మంలో సిపిఒ వెంకట రావు, హౌసింగ్ పీడీ కృష్ణయ్య, జిజిహెచ్ సూపరిం టెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ వీరన్న, ఎల్‌డిఎం దుర్గా ప్రసాద్, సమగ్ర శిక్ష పిఒ ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ పీడీ రాణి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, డిసిఒ సుభాషిణి, ఆర్అండ్‌బి ఎస్ఇ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఇ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి ఎస్ఐగా సునీల్‌కుమార్‌రెడ్డి



పెండ్లిమర్రి : పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా సునీల్ కుమార్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. తమ స్టేషన్‌లో రౌడీషీటర్స్ 1 గా నమోదైన వారు జాగ్రత్తగా మెలగాలని హెచ్చరించారు. ఫ్యాక్షన్‌కు దూరంగా ఉంటూ శాంతియుత వాతావరణంలో జీవించాలన్నారు. అనవసమైన గొడవలకు పాల్పడి కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకోకూడదని హితవుపలికారు.

పోరుమామిళ్ల ఎస్ఐగా మల్లికార్జునరెడ్డి



పోరుమామిళ్ల టౌన్ : పోరుమామిళ్ల నూతన ఎస్ఐగా సోమవారం మల్లికార్జునరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేస్తున్న హరిప్రసాద్ కాశినాయన మండలానికి బదిలీ అయ్యారు. చక్రాయపేట నుంచి మల్లికార్జునరెడ్డి పోరుమామిళ్లలకు నియమించారు.

ఘనంగా మాసీమ బాబు జన్మదిన వేడుకలు

కడప : వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి మాసీమ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కడప నగరంలోని 39వ డివిజన్ మోచంపేటలో రాష్ట్ర కార్యదర్శి మాసీమ బాబు పుట్టినరోజు సందర్భంగా డివిజన్ ఇన్‌ఛార్జి కమాల్‌బాషా, 50వ డివిజన్ ఇన్‌ఛార్జి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్‌లో వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్లు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పులివెందుల డిఎస్పి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. డిఎస్పి బదిలీలో భాగంగా ఆయన పులివెం దులకు వచ్చారు. ఈ సంద ర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదోని నుంచి ఇక్కడికి బదిలీ అయ్యానని తెలి పారు. 2002లో వేంప ల్లెలో ఎస్ఐగా విధులు నిర్వహించానని తెలిపారు. ఇక్కడి పరిస్థితులపై పూర్తిగా అవగాహన ఉందన్నారు. ముఖ్యంగా గ్యాంబ్లింగ్, మట్కా, చట్టం వ్యతిరేక పనులకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు రాత్రి గస్తీ కూడా పెంచుతామన్నారు. ప్రధాన కూడ లిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా పెంచుతామని డిఎస్పి తెలిపారు. ప్రమాదంలో ఉన్నప్పుడు 100కు ఏ విధంగా ఫోన్ చేస్తామో, ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు యాప్‌ను వినియోగించుకోవాలన్నారు.

డిఎస్పి వినోద్‌కుమార్

వంట పోటీల్లో ఐఇఆర్‌టికి బహుమతి

ప్రజాశక్తి - వేంపల్లె

మదర్స్ డే సందర్భంగా ధన్య టివి నిర్వహించిన వంట పోటీల్లో వేంపల్లెకు చెందిన ఐఇఆర్‌టి యశోదకు మొదటి బహుమతి దక్కింది. మదర్స్ డే సందర్భంగా వీర బ్రహ్మేంద్రస్వామి వృద్ధా శ్రమంలో మా ఇంటి వంట కుకింగ్ కాంపిటీషన్ నిర్వ హించారు. ఈ నేపథ్యంలో వేంపల్లెకు చెందిన భవిత కేంద్రంలో పని చేస్తున్న ఐఇఆర్‌టి యశోద చేసిన గోధుమ పిండి దోస టివిలో ప్రసారం కావడంతో ఎక్కువ మంది ప్రేక్షకులు లైక్ చేశారు. దీంతో మొదటి బహుమతి వచ్చినట్లు యశోద తెలిపారు. మొదటి బహుమతిగా ధన్య టివి ఎండి బాలు గ్యాస్ స్టవ్‌ను అందజేశారు.

వంట గ్యాస్ స్టవ్‌ను అందుకుంటున్న యశోద

ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

జగనన్న లే అవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాల్లో పనుల వేగం పెంచాలని ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక పాడా కార్యాల యంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుకున్న సమయంలో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి కావాలంటే వేగం పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు నిర్మాణం పను లను పర్యవేక్షిస్తూ, లే అవుట్‌లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, హౌసింగ్ డిఇ రమణారెడ్డి, నియోజకవర్గంలోని మండలాల హౌసింగ్ ఎఇ ం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

అంగన్‌వాడీ సెంటర్లలో చదివే విద్యా ర్థుల్లో ఉన్న సృజ నాత్మక తను వెలికి తీసేం దుకు కృషి చేయాలని సిడిపిఒ సునీత పేర్కొన్నారు. సోమ వారం బక్కన్నగారి పల్లెలో సంసిద్ధత ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులలో జ్ఞాపకశక్తిని పెంచడమే సంసిద్ధత ఉత్సవ్ లక్ష్యమన్నారు. శారీరా భివృద్ధి, బుద్ధి వికాసం వంటి అంశాలపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సూచిం చారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సకాలంలో గర్భి ణులకు, పిల్లలకు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగేశ్వరి, స్వరూప, నవీన్‌బాషా, మేరీ, విమలమ్మ, దేవి, చంద్రావతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

బక్కన్నగారిపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్ట బద్ధత కల్పించాలని నవ్యాంధ్రప్రదేశ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు గుడిమె జయరాజు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌కు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో చర్మకారులకు చెప్పులషాపులు నిర్మించాలని విన్నవించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పంపిణీ చేయాలన్నారు. మాదిగ చర్మకారులకు, డప్పు కార్మికులకు పింఛన్ రూ. 5వేకు పెంచాలని డిమాండ్ చేశారు. మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నవ్యాంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టి. ఓబులేసు, కె. వీర సుబ్బరాయుడు, రామకృష్ణ, సుధాకర్, ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కొండారెడ్డి నగర్ వద్ద కడప-కర్నూలు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో చెముళ్లపల్లె గ్రామానికి చెందిన రెడ్డి సుబ్బారెడ్డి(65) అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు.. చెముళ్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డి సుబ్బారెడ్డి పెన్నా నది నుంచి ఎద్దుల బండిపై ఇసుకను తీసుకొస్తుండగా అకస్మాత్తుగా జేబులో నుంచి సెల్ ఫోన్ కింద పడింది. ఎద్ల బండిని నిలిపి సెల్ తీసుకుంటుండగా.. కడప నుంచి మైదుకూరు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు విచారిస్తామని పోలీసులు తెలిపారు.

నివాళులర్పించిన రెడ్యం : రెడ్డి సుబ్బారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి చెముళ్లపల్లె గ్రామం వెళ్లి మృతదేహం వద్ద నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.

'నక్కలదిన్నె ఎత్తిపోతల' పునరుద్ధరణ

ప్రజాశక్తి - చాపాడు

రూ.5.56కోట్లతో నక్కలదిన్నె ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పథకానికి 1987లో 2వేల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యంతో ఎత్తిపోతల పథకానికి ఎన్‌టి రామారావు నిధులు మంజూరు చేశారు. జిల్లాలో అన్ని పథకాలు సత్ఫలితాలను ఇవ్వకపోయినా నక్కలదిన్నె ఎత్తిపోతల పథకం మాత్రం ఆదర్శంగా నిలిచింది. రైతుల్లో ఐక్యత ఉండడం వల్ల ఈ పథకం ఉత్తమంగా నిలిచిందని చెప్పవచ్చు. పథకం పరిస్థితి గురించి ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి వివరించారు. ఇందుకు సిఎం స్పందించి ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు రూ.5.56 కోట్లు మంజూరు చేశారు. 1650 ఎకరాలకు ఈ పథకం ద్వారా సాగునీరు అందుతుంది. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందిస్తూ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. 2.27కిలోమీటరు పైపులైన్, 100 హెచ్‌పి మోటర్లు 4ఏర్పాటు చేస్తున్నారు. ఇరిగేషన్ ఇఇ సుధీర్ కృపానంద్, డిఇ వేణుగోపాల్, ఎత్తిపోతల పథకం కమిటీ చైర్మన్ సోముల మహేశ్వర్‌రెడ్డి, సైట్ ఇంజనీర్ హనుమంతు రావ్ పనులను పర్యవేక్షిస్తున్నారు.

భూమిలో అమర్చేందుకు తెచ్చిన పైపులు

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మండలంలోని పొన్నతోట గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంటికి వివరించారు. బుక్‌లెట్లు అందజేస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. ఆ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతోపాటు ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పొన్నతోట గ్రామ ప్రజలు విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో సర్పంచు నారాయణ, వైసిపి నాయకులు బాలయ్య, బాలరాజు, ప్రసాద్, హనుమంత్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఎంపిడిఒ అరుంధతి, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలి

నీతి కథలు చెబుతున్న ఉప సర్పంచు విజయ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులు దేశ భక్తిని కలిగి ఉండాలని చాపాడు గ్రామ ఉప సర్పంచు విజయ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రంథాలయ సంస్థ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు జాతీయ జెండా, దేశభక్తిపై, కథలు, అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి శివ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి శిబిరాలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా డ్రాయింగ్, పెయింటింగ్, కథలు, సంగీతం వంటి అంశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సిబిఐటి ఇంజ నీరింగ్ కళా శాల విద్యార్థులు, వెలుగు సిబ్బంది శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : కథలు విద్యార్థులకు ఉల్లాసాన్నిస్తాయని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శాంతకుమారి అన్నారు. సోమవారం పులివెందుల గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కోయంబత్తూరుకు చెందిన హరిత రాజుల కథలు, ప్రభుత్వ పాఠశాలకు చెందిన శాంతకుమారి నీతి కథలు బోధించారు. ముఖ్యంగా కడపకు చెందిన రిటైర్డ్ లైబ్రేరియన్ రంగనాథ్ ఏర్పాటు చేసిన వివిధ దేశాలకు చెందిన నాణేలు, కరెన్సీ ప్రదర్శన విద్యార్థులను బాగా ఆకట్టుకుంది. విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు గంగిరెడ్డి చెరుకు రసం ఉచితంగా పంపిణీ చేశారు. 62 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కృష్ణకిషోర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, బాల గంగాధర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

పులివెందులలో విలేకర్లతో మాట్లాడుతున్న వాసు, బీటెక్ రవి

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి ఆధ్వర్యంలో నగరంలో పాదయాత్ర నిర్వహించారు. అన్నమాచార్య విగ్రహం నుంచి మొదటి గాంధీ విగ్రం వరకు చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు హరిప్రసాద్, లక్ష్మిరెడ్డి, హరి, జయకుమార్, శివరామ్, సుబ్బరాయుడు, రవిశంకర్‌రెడ్డి, జియావుద్దీన్, రామప్రసాద్, శ్రీనివాసులు, నాసర్ అలీ, మాసా కోదండరామ్, నబీకోట శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, సునీతా, పార్వతి, ప్రణవతి పాల్గొన్నారు. **వల్లూరులో..** మండలంలోని తప్పెట్ల గ్రామం నుంచి కమలాపురం వరకు సంఘీభావ పాదయాత్రను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తానరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వమించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర్‌రెడ్డి, తాడిగొట్ల రాఘవరెడ్డి, కె. శ్రీనివాసులు రెడ్డి, జె.సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని టిడిపి జిల్లా ఇన్‌ఛార్జి శ్రీనివాసరెడ్డి, పులివెందుల ఇన్‌ఛార్జి ఎం.రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. టిడిపి యువ నాయకుడు లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర వందరోజులు చేరుకున్న సందర్భంగా సోమవారం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాదయాత్ర చేపట్టారు. ఉలుమెల్ల నుంచి మెయిన్ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, వెంకట్రామిరెడ్డి, భాస్కర్, మాబాషా, గంగాధర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ఆక్కులగారి విజయ్‌కుమార్‌రెడ్డి, నాగరాజు ఉన్నారు. **చాపాడు :** లోకేష్ యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా మైదుకూరు నుండి అల్లాడుపల్లి వీరభద్రస్వామి దేవాలయం వరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వ హించారు. పాద యాత్రకు సంఘీ భావంగా పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి హాజ రయ్యారు. పాదయాత్ర అనంతరం వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **జమ్మలమడుగు రూరల్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వందరోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం సంఘీభావంగా జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ పాదయాత్రను మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి భూపేష్‌కు స్వాగతం పలికి ప్రారంభించారు. పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నుంచి కన్నెలూరు, పాత బస్టాండ్, పెద్దబజార్, పలగాడిమోటు, కుండా రామయ్య విగ్రహం, రామిరెడ్డిపల్లె మోటు, పెద్దపసుపల మోటు, సంజాముల మోటు, స్టేట్ బ్యాంక్ నుంచి పాత బస్టాండ్‌లోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని ప్రసంగించారు. సంజాముల మోటు వద్ద నాగులకట్టకు చెందిన బొల్లపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి (మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ) పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

వల్లూరు : పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో..

చాపాడు : సమావేశంలో మాట్లాడుతున్న లింగారెడ్డి

సోమ, గురువారాల్లో 'స్పందన'

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలోని సచివాలయాల్లో ప్రతి సోమ, గురువారాల్లో స్పందన కార్యక్రమం ఉంటుందని తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ జగదీశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని చిన్న సింగన పల్లె గ్రామ సచి వాల యంలో సోమవారం గ్రామ సర్పంచు నంద్యాల మల్లి కార్జున అధ్యక్షతన స్పందన కార్యక్రమం నిర్వ హించారు. ముఖ్య అతిథులుగా తహశీల్దార్, ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను కలెక్టర్, మండల కార్యా యాలలు, స్థానిక సచివాలయాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి అయిదు వరకు వినతులు ఇవ్వవచ్చన్నారు. సచివాలయాల వారీగా ప్రతి సోమ, గురువారాల్లో మండలస్థాయి అధికారులతో స్పందన సమావేశాలు నిర్వహి స్తామన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇ సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఎఇ వీరారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ శివకుమార్, ఎంఇఒ శివజ్యోతి, ఎస్ఐ రాఘవేంద్రారెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి

కాటన్‌దొరకు పిసిసి నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

సర్ ఆర్థర్ కాటన్ దొర అపరభగీరథుడు, నదుల సంధానానికి ఆధ్యుడని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో కాటన్ దొర జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాటన్ దొర ఆంగ్లేయుడు అయినప్పటికీ సమాజ సేవే పరమావధిగా భారతీ యలకు, ప్రత్యేకించి ఆంధ్రుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. కాటన్ దొర స్ఫూర్తితో వైసిపి ప్రభుత్వం సాగునీటి రంగాలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని తులసిరెడ్డి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, సుబ్బరాయుడు, శివ, బద్రి, వెంకటేష్, రామకృష్ణ, నరసింహరెడ్డి పాల్గొన్నారు.

కాటన్‌దొరకు నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

పాదయాత్ర విజయవంతం కావాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర 100 రోజుల పూర్తయిన సందర్భంగా మండలంలోని పోట్లదుర్తి గ్రామంలో సిఎం సురేష్ నాయుడు ఎన్‌టి రామా రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఎన్‌టి రామారావు ఆశీస్సులు లోకేష్‌కు ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ప్రజల కోసం నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నారని సురేష్ నాయుడు తెలిపారు. మిగిలిన రోజుల కూడా పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ నాయుడు, రాము నాయుడు, సుబ్బా నాయుడు, శివ ప్రతాప్, సర్పంచు నరసింహులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న సురేష్‌నాయుడు

స్పందనలో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం వెంకటాపురం సచివాలయంలో మునిసిపల్ కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్ర మౌళి, మునిసిపల్ మేనేజర్ సతీష్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల సమస్యల గురించి తెలుసు కొని వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రజలు, సిబ్బంది

సదరన్ క్యాంపు నిర్వహించాలని నిరసన

నిరసన తెలుపుతున్న విభిన్నప్రతిభావంతులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో సదరన్ క్యాంపు నిర్వహించాలని విభిన్నప్రతిభావంతులు సోమవారం ఆస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల వ్యక్తులు నాలుగు వారాలుగా సదరన్ క్యాంపు నిర్వహించడంలేదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించాల్సి ఉందన్నారు. అయితే వైద్యులు రాకపోవడంతో క్యాంపు నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తు న్నారని ఆందోళన కారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసు కున్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రఫిక్ పాషా వచ్చేవారం తప్పని సరిగా క్యాంపు నిర్వహిం చేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు.

ఆర్థోఫెడిక్ డాక్టర్‌ను నియమించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోఫెడిక్ డాక్టర్‌ను నియమించాలని సిఐటియు పట్టణ నాయకుడు దాసరి విజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్ కోరారు. ఆ మేరకు వారు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డిటి ఆదిలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యుల్లేక సదరం సర్టిఫికెట్ కోసం విభిన్న ప్రతిభావంతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీరిని పట్టించుకునే వైద్యులే లేరని తెలుస్తోందన్నారు. వైద్య ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆర్థోపెడిక్ డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, మోషా పాల్గొన్నారు.

డిటికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

IN THE COURT OF THE 5th ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI
I.A.No. 409/2022, O.S.No. 31/2017
A.Munaswamy Naidu ..Petitioner
V/s
N.Prabhakar (died) & others ..Respondents
I.A. NOTICE TO RESPONDENT No.2
R2] Nare Balaji, S/o Nare Prabhakar,
R/o D.No.11-42, Thogatapalli village,
Chinnamandyam Mandal, Kadapa District.
Please take notice that the petitioner/plaintiff filed the above petition in the Honourable Court and it is posted to 16.06.2023 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **16.06.2023 at 10-30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 16.06.2023
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103,
V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 5th ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI
I.A.No. 410/2022, O.S.No. 32/2017
A.Prema Kumari ..Petitioner
V/s
N.Prabhakar (died) & others ..Respondents
I.A. NOTICE TO RESPONDENT No.2
R2] Nare Balaji, S/o Nare Prabhakar,
R/o D.No.11-42, Thogatapalli village,
Chinnamandyam Mandal, Kadapa District.
Please take notice that the petitioner/plaintiff filed the above petition in the Honourable Court and it is posted to 16.06.2023 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **16.06.2023 at 10-30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 16.06.2023
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103,
V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 5th ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI
I.A.No.411/2022, O.S.No.30/2017
I.Sravana Kumar ..Petitioner
V/s
N.Prabhakar (died) & others ..Respondents
I.A. NOTICE TO RESPONDENT No.2
R2] Nare Balaji, S/o Nare Prabhakar,
R/o D.No.11-42, Thogatapalli village,
Chinnamandyam Mandal, Kadapa District.
Please take notice that the petitioner/plaintiff filed the above petition in the Honourable Court and it is posted to 16.06.2023 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **16.06.2023 at 10-30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 16.06.2023
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103,
V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM MACT-XI AT BALLARI
MVC No.1030/2022
Between:
Smt. Vadde Kavitha and others ...Petitioners
And
Allamuru Nagaiah and others ...Respondents
NOTICE
NOTICE TO RESPONDENT NO.1
Allamuru Nagaiah @ Nagaiah.A S/o Veeranna @ V.Eeranna, aged about 32 years driver of lorry bearing Reg.No.AP 39/TK 4929 R/o. # 1/1763, Nagarigutta Colony, Pulivendula, YSR Kadapa District.
WHEREAS, the above petitioners have filed the above claim petition under section 166 of IMV Act against you being the driver of the lorry bearing Reg.NO.AP 39/ TK 4929 for seeking compensation on account of death of petitioner No.1's husband who died in a motor vehicle accident that occurred on 26-10-2022 at about 7.00 a.m. near Sridevi Degree College, Borampalli Village of Kalyandurgam Mandal, within jurisdiction of Kalyandurga (R) Police Station
You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed on 14-06-2023 at about 11.00 a.m., in the forenoon before this Honourable court to show cause against he above petition, failing wherein the petition will be heard and determined ex-parte.
Given under my hand and seal of the court on this 05th day of May, 2023.
(By Order of the Court)
(B.JAGANNATHA)
Advocate for the Petitioner.